క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

భువనగిరిటౌన్ : పట్టణంలో శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు భువనగిరి పట్టణ విద్యుత్ ఏఈ సగ్గు హరినాథ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పట్టణంలోని జలీల్‌పుర, సమ్మద్‌చౌరస్తా, బీచ్‌మోహల్లా, జంఖనాగూడ ప్రాంతాల్లో విద్యుత్ నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు.

రామన్నపేట : రామన్నపేట 132కేవీ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏఈ జె.నర్సింహ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 7.30గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు రామన్నపేటతో పాటు, బోగారం, సిరిపురం, తుమ్మలగూడెం, నిధానపల్లి, లక్ష్మాపురం, కొత్తగూడెం, నీర్నెముల, కొమ్మాయిగూడెం, దుబ్బాక, జనంపల్లి, వెల్లంకి, సర్నేనిగూడెం గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్లు తెలిపారు.

అందుబాటులో జీలుగ, జనుము విత్తనాలు

రాజాపేట : మండలంలోని రేణికుంట పీఏసీఎస్ బ్యాంకులో సబ్సిడీపై ఇచ్చే జీలుగ, జనుము విత్తనాలు అందుబాటులో ఉన్నాయని వ్యవసాయ అధికారి మాధవి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విత్తనాలు అవసరమైన రైతులు పట్టాదార్ పాస్‌బుక్, ఆధార్ కార్డు జీరాక్స్ తీసుకురావాలన్నారు. 30 కేజీల జీలుగ విత్తనాలకు రూ. 843, 40 కేజీల జనుము విత్తనాలకు రూ. 1,225లు చెల్లించాలన్నారు.

కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం

ఆలేరురూరల్ : కేసీఆర్ ప్రభుత్వం బీసీలను మోసం చేస్తుందని ఆరోపిస్తూ బీజేపీ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని స్థానిక రైల్వేగేటు సమీపంలో శుక్రవారం సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి తునికి దశరథ, పట్టణ అధ్యక్షుడు బడుగు జహంగీర్ మాట్లాడుతూ ఓటు బ్యాంక్ కోసమే బీసీ వర్గాలకు లక్ష రూపాయల ఆర్థికసాయం అందజేస్తామని చెప్పి మోసం చేసేందుకు కేసీఆర్ ప్రభుత్వం సిద్ధమైందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఓబీసీ కార్యవర్గ సభ్యుడు కృష్ణ, శ్రీనివాస్, మహేష్, రాజు, మల్లయ్య, రమేష్, శ్రావణ్, సందీప్, ప్రశాంత్ పాల్గొన్నారు.

వీరహనుమాన్ ఆలయ నిర్మాణ పనులకు శంకుస్థాపన

భూదాన్‌పోచంపల్లి : మున్సిపల్ పరిధిలోని రేవనపల్లిలో నిర్మిస్తున్న వీరహనుమాన్ దేవాలయ నిర్మాణ పనులకు శుక్రవారం కౌన్సిలర్ సుర్కంటి జ్యోతిరంగారెడ్డి , జీహెచ్‌ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ రెడ్డి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మల్లికార్జునరెడ్డి, మైసగోని వెంకటేశ్, పాతూరి శ్రీధర్ గౌడ్, నవీన్, భీమనపల్లి సిద్ధు పాల్గొన్నారు.

బీమా చెక్కు అందజేత

బీబీనగర్ : మండలంలోని పడమటిసోమారం గ్రామానికి చెందిన ఆల్వా రాంరెడ్డి ఇటీవల పాముకాటుతో మృతి చెందాడు. మృతుడికి ఎస్‌బీఐ జనరల్ యాక్సిడెంట్ బీమా పథకం నుంచి మంజూరైన రూ.20లక్షల చెక్కు శుక్రవారం ఏపీజీవీబీ భువనగిరి ప్రాంతీయ అధికారి వెంకటేశ్వర్‌రావు బాధిత కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో భువనగిరి బ్రాంచ్ నోడల్ అధికారి రాజేంద్రప్రసాద్, బీబీనగర్ బ్రాంచ్ మేనేజర్ శంకర్‌రెడ్డి, ఎస్‌బీఐ జనరల్ అధికారి వీరకుమార్, సర్పంచ్ గణేష్‌యాదవ్ పాల్గొన్నారు.

ఎల్‌ఓసీ..

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని వెంకబావితండాకు చెందిన కరెంటోతు మోహన్‌నాయక్ మంజూరైన రూ.3లక్షల ఎల్‌ఓసీని శుక్రవారం శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ గుత్త ఉమాదేవి, బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ప్రేమ్‌చందర్‌రెడ్డి, వడ్త్య శంకర్, హమీరాం తదితరులు పాల్గొన్నారు.

ఆలయ వేడుకలకు రూ.50వేల విరాళం

చౌటుప్పల్ : మున్సిపాలిటీ పరిధిలోని లింగోజిగూడెం గ్రామంలోని ఎల్లమ్మ, ముత్యాలమ్మ ఆలయాల వార్షికోత్సవ వేడుకలకు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి శుక్రవారం రూ. 50వేల విరాళాన్ని అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ బండమీది మల్లేష్, మందోరి సురేష్, ప్రతి నిధులు నరేష్, బొడ్డు మల్లేష్, బోసి కిష్టయ్య, స్వామి పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లు పూర్తిచేయాలి

రాజాపేట : ధాన్యం కొనుగోళ్లను పూర్తి చేయాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు పడాల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శుక్రవారం బీజేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు చేయాలని కోరుతూ తహసీల్దార్ రవికుమార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో అశోక్ గౌడ్, బాల్ రెడ్డి, ఎంపీటీసీ ఉరాజు, సిద్దేశ్వర్, బూర్గు శేఖర్ రెడ్డి, వినోద్, అశోక్ ఉన్నారు.

ఏసీపీ నర్సింహా రెడ్డికి పదోన్నతి

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట ఏసీపీ కోట్ల నరసింహ రెడ్డికి అడిషనల్ ఎస్పీగా పదోన్నతి కల్పిస్తూ డీజీపీ కార్యాలయం నుంచి శుక్రవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. పదోన్నతి పొందిన ఆయనను డీజీపీ కార్యాలయంలో రిపోర్టు చేయాలని ఆదేశించారు. మూడున్నర ఏళ్లుగా యాదగిరిగుట్ట ఏసీపీగా కోట్ల నర్సింహ రెడ్డి కొనసాగుతున్నారు.

ఎస్‌ఐ బదిలీ..

యాదగిరిగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న సీహెచ్ శేఖర్ చర్లపల్లికి బదిలీ అయ్యారు. ఎస్సై శేఖర్ స్థానంలో ఇంకా ఎవరిని నియమించలేదు.

నిలిచిన వైకుంఠధామం పనులు

- సకాలంలో అందని బిల్లులు
- 70శాతం పనులు మాత్రమే పూర్తి
- దహన సంస్కారాలు చేసేందుకు తప్పని తిప్పలు


వైకుంఠధామంలో అసంపూర్తిగా ఉన్న సీసీరోడ్డు పనులు

ఆలేరురూరల్ :మున్సిపల్ కేంద్రంలో చేపట్టిన వైకుంఠధామం పనులు నిలిచిపోయాయి. ఆలేరులో వైకుంఠధామం నిర్మాణానికి ప్రభుత్వం రూ. 1కోటి కేటాయించింది. ఆలేరు సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాల సమీపంలో ఎకరం స్థలంలో నిర్మించ తలపెట్టిన వైకుంఠధామ పనులను వైఎంఆర్ ప్రాజెక్టు దక్కించుకుని గతేడాది ఏప్రిల్ నెలలో పనులు ప్రారంభించారు. అగ్రిమెంట్ ప్రకారం తొమ్మిది నెలల్లో పనులు పూర్తి చేయాలని ఉన్నా నేటికీ 70శాతం పనులు మాత్రమే పూర్తయ్యాయి.

బిల్లులు రాకపోవడంతో..

మున్సిపాలిటీలో చేపట్టిన వైకుంఠధామం పనుల్లో తీవ్ర జాప్యం జరుగుతుంది. చేసిన పనులకు బిల్లులు రాకపోవడంతో సదరు కాంట్రాక్టర్ పనులు నిలిపివేశారు. దీనికి తోడు అధికారుల పర్యవేక్షణ కొరవడడం పనులు పూర్తి కావడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు.

చేయాల్సిన పనులు ఇవే..

వైకుంఠధామంలో నీటి సౌకర్యం కల్పించాల్సి ఉంది. స్నానాల గదులు పూర్తి కాలేదు. పూజా మందిరం, విజిటర్స్ షెడ్లు, టాయిలెట్ల గదులు అసంపూర్తిగా ఉన్నాయి. బర్నింగ్ రూమ్, సిట్టింగ్ గ్యాలరీస్ పూర్తి స్థాయిలో కాలేదు. వైకుంఠధామానికి వెళ్లే మార్గంలో సీసీ రోడ్డు వేయాల్సి ఉన్నా కంకర వేసి వదిలేశారు. ఓవర్ హెడ్ ట్యాంక్ ఇంకా నిర్మాణంలోనే ఉంది. విద్యుత్ సౌకర్యం కల్పించాల్సి ఉంది. వైకుంఠదామం అందుబాటులోకి రాకపోవడంతో దహన సంస్కారాల చేసేందుకు ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు.

పనులు పూర్తిచేయాలి



మున్సిపాలిటీ వైకుంఠధామం నిర్మాణ పనులు అసంపూర్తిగా ఉన్నాయి. నీటి సౌకర్యం లేక ట్యాంకర్లతో నీటిని తెప్పించుకుంటున్నాం. స్నానాల గదులు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. త్వరితగతిన పనులు పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.

– ఎస్.శ్రీనివాస్‌రెడ్డి, ఆలేరు

అందుబాటులోకి తీసుకురావాలి



వైకుంఠధామంలో పెండింగ్‌లో ఉన్న పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలి. పూర్తి స్థాయిలో వైకుంఠధామం అందుబాటులోకి రాకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. త్వరితగతిన పనులు పూర్తి చేసేలా అధికారులు చర్య తీసుకోవాలి.

–జహంగీర్, ఆలేరు

త్వరలో పెండింగ్ పనులు పూర్తి చేయిస్తాం



ఆలేరు మున్సిపాలిటీలో 70శాతం పనులు పూర్తయ్యాయి. విద్యుత్, నీటి సౌకర్యం, సీసీ రోడ్డు పెండింగ్‌లో ఉంది. సకాలంలో పనులు పూర్తి చేసి వైకుంఠధామాన్ని ప్రజలకు అందుబాటులో తెచ్చేలా చర్యలు తీసుకుంటున్నాం.

–బి.మనోహర, డీఈఈ పబ్లిక్ హెల్త్

కేసీఆర్ పాలనలో రాష్ట్రం సుభిక్షం


చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే గొంగిడి సునీత, కలెక్టర్ పమేలా సత్పతి

ఆలేరురూరల్ : కేసీఆర్ పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉందని ప్రభుత్వ విప్ గొంగిడి సునీత అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ఆలేరులోని దినేష్ గార్డెన్‌లో డీఆర్‌డీఓ నాగిరెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ సంక్షేమ సంబురాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ గొంగిడి సునీత, కలెక్టర్ పమేలా సత్పతి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. గొలకురుమలకు 11 గొర్రెల యూనిట్లను అందజేశారు. బీసీ కులవృత్తులు, చేతివృత్తిదారులకు రూ.లక్ష ఆర్థిక సాయం, నేతన్నకు బీమా, కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు జీవనోపాధి కల్పించేందుకు అనేక కార్యక్రమాలు చేపట్టారని పేర్కొన్నారు. ఒంటరి మహిళలు, వితంతువులు, చేనేత కార్మికులు, కల్లుగీత కార్మికులకు ఆసరా పింఛన్లు పంపిణీ చేస్తుందన్నారు అలాగే పైలేరియా, డయాలసిస్ బాధితులకు ఆర్థిక సాయం అందజేస్తున్నారు. అంతేకాకుండా కల్యాణలక్ష్మి, షాదీముబార్ వంటి పథకాలు తెలంగాణలో తప్ప..మరే రాష్ట్రంలో లేవన్నారు. విద్యార్థుల కోసం విద్యానిధి పథకాన్ని ప్రవేశపెట్టారని పేర్కొన్నారు. నాణ్యమైన విద్యనందించేందుకు గురుకులాలను ఏర్పాటు చేశారని వివరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కుడుదల నగేష్, తహసీల్దార్ రామకృష్ణ, కమిషనర్ చక్రపాణి, జెడ్పీటీసీలు, ఎంపిటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

గొర్రెలు పంపిణీ చేయాలని వినతి

చౌటుప్పల్ : మునుగోడు నియోజకవర్గంలో సబ్సిడీ గొర్రెలు పంపిణీ చేయాలని కోరుతూ గొల్లకురుమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌కు వినతిపత్రం అందజేశారు. గొర్రెలు, మేకల ఫెడరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజుతో కలిసి నల్లగొండ పర్యటనకు వెళ్తున్న ఆయన పట్టణ కేంద్రంలో కాసేపు ఆగారు. ఈ మేరకు జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు గుండె బోయిన అయోధ్యయాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ నాగరాజు, బాలరాజు, శ్రీనివాస్, పర్వతాలు, బాలరాజు, సత్యనారాయణ ఉన్నారు.

కాంగ్రెస్ హయాంలోనే గ్రామాల అభివృద్ధి


మాట్లాడుతున్న బీర్ల అయిలయ్య

ఆత్మకూరు(ఎం): కాంగ్రెస్ హయాంలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని టి.రేపాక, కప్రాయపల్లి గ్రామాల్లో బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంచినీటి క్యాన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో ఎక్కడి సమస్యలు అక్కడే పేరుకుపోయాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తండ మంగమ్మశ్రీశైలం, జెడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా, పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖరరెడ్డి, సర్పంచ్ ఏనూతల ప్రమీల, సర్పంచ్ జన్నాయికోడె నగేష్, ఎంపీటీసీ మర్యాల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి కందడి అనంతరెడ్డి, నాయకులు నరేందర్ రెడ్డి, సునిల్‌రెడ్డి, ఏనూతల భాస్కర్, గూడూరు వెంకట్‌రెడ్డి, హన్మంతు గౌడ్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న బడిబాట కార్యక్రమం


బడిబాట ర్యాలీలో పాల్గొన్న ఉపాధ్యాయులు

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని మాసాయిపేట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో శుక్రవారం బడి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించి విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న వసతుల గురించి అవగాహన కల్పించారు. తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలన్నారు. మన ఊరు–మన బడి ద్వారా పాఠశాలల రూపురేఖలు మారుతున్నాయన్నారు. ప్రస్తుతం డిజిటల్ క్లాస్‌లో బోధనలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, కె. వెంకటేశం, ప్రభాకర్, కె.మాధవి, ఎల్.మణి, వి.రమేష్, పి.నరేంద్రస్వామి. గణేష్, ఎస్ కె. రజియా బేగం, పీఈటీ శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

అధికారులు సమయపాలన పాటించాలి


సమావేశంలో పాల్గొన్న ఎంపీపీ, జెడ్పీటీసీ


ఆలేరురూరల్ : అధికారులు సమయపాలన పాటించాలని ఎంపీపీ అశోక్, జెడ్పీటీసీ కుడుదుల నగేష్ అన్నారు. శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. వ్యవసాయ అధికారులు రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. బెల్టు షాపులను నియంత్రించేందుకు చొరవ తీసుకోవాలన్నారు. వర్షాకాలం ప్రారంభం కానున్న నేపథ్యంలో విషజ్వరాలు ప్రబలకుండా అధికారులు జాగ్రత్త వహించాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ వెంకటరమణ, వివిధ శాఖల అధికారులు, పద్మజ, ఆండాలు, ఏపీఎం మీన, మిషన్ భగీరత ఏఈ నాగసాయి, విద్యుత్ ఏఈ శ్రీనివాస్, సర్పంచ్‌లు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి


కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు

భూదాన్‌పోచంపల్లి : ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు దుబ్బ రామకృష్ణ, కౌన్సిలర్ పెద్దల చక్రపాణి అన్నారు. ఈ నెల 11న వలిగొండలో నిర్వహించనున్న మహాసభకు సంబంధించిన కరపత్రాలను శుక్రవారం పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాసభకు జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఇటికెల దేవేందర్, కరగల్ల కుమార్, కుక్క స్వామి, ఎడ్ల లింగస్వామి, మూటపురం రవి, కరగల్ల రాజు, నరేశ్, భాను పాల్గొన్నారు.

మహాసభలను జయప్రదం చేయాలి


మాట్లాడుతున్న సత్యనారాయణ

భువనగిరి : ఈ నెల 17,18 తేదీల్లో భువనగిరి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఆల్ ఇండియా లాయర్స్ అసోసియేషన్ రాష్ట్ర తృతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఐలు రాష్ట్ర కార్యదర్శి కోల్లి సత్యనారాయణ కోరారు. శుక్రవారం భువనగిరి బార్ అసోసియేషన్‌లో జరి గిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మహాసభకు ముఖ్య అతిథిగా రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఉజ్వల్ బోయన్ హాజరు కానున్నట్లు తెలిపారు. సమావేశంలో అసోసియేషన్ అధ్యక్షుడు నాగారం అంజయ్య, రాజశేఖర్‌రెడ్డి, ఇస్మాయిల్,దామోదర్‌రెడ్డి, నర్సింగ్ యాదవ్, శ్రీనివాస్, నర్సిరెడ్డి, బాబురావు, కుమార్, రాములు, నేహల్ తదితరులు పాల్గొన్నారు.

గడ్డివాము దగ్ధం

తుర్కపల్లి: మండలంలోని మల్కాపూర్ ప్రమాదవశాత్తు గడ్డివాము దగ్ధమైన సంఘటన శుక్రవారం జరిగింది. గ్రామానికి చెందిన రైతు కర్నె నర్సింహులు తన వ్యవసాయ భూమి వద్ద ఉన్న గడ్డివాముకు నిప్పు అంటుకుని సుమారు 480 కట్టల గడ్డి కాలిబుడిదైంది. అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలార్పారు. సుమారు రూ. 70 వేల నష్టం వచ్చిందని రైతు వాపోయాడు.

చెట్లు నరికిన వారిపై చర్య తీసుకోవాలని ఫిర్యాదు

మోత్కూరు : గుండాల మండలంలోని పెద్దపడిశాల గ్రామంలో తన వ్యవసాయ భూమిలో ఉన్న చెట్లను నరికిన తాడిశెట్టి భిక్షమయ్య, అతని అనుచరులు శశిరేఖ, మహ్మద్ ఖలీల్‌లపై చర్య తీసుకోవాలని కోరుతూ మోత్కూరులోని ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ ఎల్లేష్‌కు ఫిర్యాదు చేసినట్లు బాధిత రైతు మహ్మద్ అబ్బాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సర్వే నంబర్ 278లో ఉన్న సొంత భూమిలో తుమ్మ, వేప, తాటి, సర్కార్ చెట్లను నరికారని ఫిర్యాదులో పేర్కొన్నారు.

రోటరీ క్లబ్ సేవలు అభినందనీయం

భువనగిరి : రోటరీ క్లబ్ చేస్తున్న సేవలు అభినందనీయమని ట్రాన్స్‌కో ఎస్‌ఈ శ్రీనాథ్ అన్నారు. రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఎస్‌ఈ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. అనంతరం నిరుపేద కుటుంబానికి కుట్టుమిషన్, సైకిల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు బండారు శ్రీనివాస్‌రావు, డీటీ శ్రీనివాసచారి, చౌటుప్పల్‌డీఈ భాస్కర్‌రెడ్డి, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ బాలచంద్రుడు, మాజీ అధ్యక్షుడు శెట్టి బాలయ్య యాదవ్, కృష్ణచార్యులు, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.


సైకిల్ అందజేస్తున్న విద్యుత్ ఎస్‌ఈ శ్రీనాథ్

పేదింటి ఆడపడుచులకు అండగా 'కల్యాణలక్ష్మి'


మోత్కూరు : చెక్కులు అందజేస్తున్న కంచర్ల రామకృష్ణారెడ్డి


అడ్డగూడూరు : చెక్కులు అందజేస్తున్న ఎంపీపీ దర్శనాల అంజయ్య, జెడ్పీటీసీ జ్యోతి


తుర్కపల్లి : కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తున్న ఎంపీపీ భూక్య సుశీలరవీందర్‌నాయక్

మోత్కూరు : పేదింటి ఆడపడుచులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు అండగా నిలుస్తున్నాయిన రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం మోత్కూరు మండల పరిషత్ కార్యాలయంలో 92 మందికి మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులను మున్సిపల్ చైర్‌పర్సన్ తీపిరెడ్డి సావిత్రి, ఎంపీపీ రచ్చ కల్పనలక్ష్మీనర్సింహ రెడ్డితో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడ పిల్లలకు సీఎం కేసీఆర్ మేనమామగా నిలుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకటయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ కె.యాకూబ్‌రెడ్డి, తహసిల్దార్ షేక్ అహ్మద్, గిర్దవార్ దాసరి శ్రీనివాస్, రైతు బంధు మండల కోఆర్డినేటర్ సోంమల్లు, సిబ్బంది రవి తదితరులు పాల్గొన్నారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

తుర్కపల్లి: ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ భూక్య సుశీలరవీందర్‌నాయక్ అన్నారు. మండలానికి చెందిన 88 మందికి మంజూరైన కల్యాణలక్ష్మీ చెక్కులను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో ఎక్కడ అములు చేయని పథకాలను సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మహాదేవుని శ్రీనివాస్, సర్పంచ్‌లు నాంసానిసత్యనారాయణ, ఆంజనేయులు, మల్లప్ప, ప్రభాకర్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు గిద్దె కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

అడ్డగూడూరు : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో సంక్షేమ సంబరాలను తహసీల్దార్ దశరథ నాయక్ అధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మండలానికి చెందని 63మంది లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దర్శనాల అంజయ్య, జెడ్పీటీసీ శ్రీరాముల జ్యోతి అయోధ్య, ఎంపీడీఓ చంద్రమౌళి, సర్పంచ్‌లు నారగోని అంజయ్య, పరమేష్, జోజి, బాలు, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి పాల్వాయి గోవర్ధన్ రెడ్డికి నివాళి


చౌటుప్పల్ : పాల్వాయి గోవర్ధన్ రెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని రాజీవ్‌స్మారక భవన్‌లో శుక్రవారం మాజీ మంత్రి పాల్వాయి గోవర్ధన్ రెడ్డి వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బోయ రామచంద్రం, ఎస్‌కె.జానిబాబు, చింతల రవీందర్‌రెడ్డి, నల్ల నరేందర్‌రెడ్డి, బడేసాహెబ్, ఆరీఫ్, షరీఫ్, ఏసుదాసు, లింగస్వామి, రఫిక్, నందగిరి భీమయ్య, శ్రీకాంత్, దయాకర్‌రెడ్డి, గౌస్‌ఖాన్, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

చలమల్ల వర్గీయుల ఆధ్వర్యంలో..

పీసీసీ ప్రధాన కార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి వర్గీయుల ఆధ్వర్యంలో పాల్వాయి వర్ధంతి వేడుకలను స్థానిక రాజీవ్‌స్మారక భవన్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్, మున్సిపల్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి, సుర్వి నర్సింహ, బోయ దేవేందర్, కేతరాజు అచ్చయ్య, దయాకర్‌రెడ్డి, రాజేష్, శ్యామ్, భాస్కర్‌రెడ్డి, గోపాల్, బుచ్చయ్య, అబ్బాస్‌బేగం, హసీం తదితరులు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో శుక్రవారం మాజీ మంత్రి పాల్వాయి గోవర్ధన్ రెడ్డి వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఏపూరి సతీష్, బాలకృష్ణ, నరేష్, అలీఖాజా, నరేందర్, రవీందర్, నర్సింహ, ధర్మయ్య, యాదయ్య పాల్గొన్నారు.

విలేజ్ బస్ ఆఫీసర్లకు కిట్ల పంపిణీ


పంపిణీ చేసిన గ్రీన్ కలర్ టీషర్టు వేసుకున్న వీబీఓలతో ట్రాఫిక్ సీఐ, డిపో మేనేజర్

యాదగిరిగుట్ట: టీఎస్ ఆర్టీసీ సేవలను ప్రయాణికులకు మరింత చేరువయ్యేందుకు ఎండీ వీసీ సజ్జనార్ కృషిచేస్తున్నారని యాదగిరిగుట్ట ట్రాఫిక్ సీఐ శివశంకర్‌గౌడ్ తెలిపారు. యాదగిరిగుట్ట ఆర్టీసీ డిపో ఆవరణలో శుక్రవారం సజ్జనార్ తీసుకువచ్చిన విలేజ్ బస్ ఆఫీసర్లకు కిట్లను పంపిణీ చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆర్టీసీ డ్రైవర్లు రోడ్డుపై బస్సులను నడిపే సమయంలో ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. డిపో మేనేజర్ శ్రీనివాస్ మాట్లాడుతూ టీఎస్ ఆర్టీసీ సంస్థ ద్వారా ఎన్నికైన వీబీఓలకు టీషర్టు, బ్యాగ్, కరదీపిక కిట్టు ద్వారా అందజేశామన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ హుస్సెన్, అసిస్టెంట్ ఇంజనీర్ హన్మానాయక్, డిపో ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ మహిళా విభాగం పట్టణ అధ్యక్షురాలిగా జ్యోతి

యాదగిరిగుట్ట: కాంగ్రెస్ మహిళా విభాగం యాదగిరిగుట్ట పట్టణ అధ్యక్షురాలిగా కొత్త గుండ్లపల్లి గ్రామానికి చెందిన గుండు జ్యోతిని నియమిస్తూ కాంగ్రెస్ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మ శుక్రవారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గుండు జ్యోతి మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో దీప, శోభారా ణి, మంజుల తదితరులు పాల్గొన్నారు.

కంఠమహేశ్వర స్వామి ఉత్సవాలు ప్రారంభం

భువనగిరి : మండలంలోని అనాజీపురం గ్రామంలో శ్రీ కంఠమహేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా దేవగౌడ స్వాములందరికీ విభూతి ధారణ, మాలధారణ, జంజుధారణ, దీక్షా కంకణం, కుంకుమధారణ చేశారు. మంగళహారతులు, జలబిందేలతో పంచామృతాలతో స్వామి వారికి అభిషేకం చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీల సంఘం జిల్లా అధ్యక్షురాలు గునుగుంట్ల కల్పనశ్రీనివాస్‌గౌడ్, నాయకులు వెంకటేశం, మల్లయ్యగౌడ్, నరసింహ గౌడ్, బాలయ్య, రవీందర్, దోరబాబు, నరహరి, బాలరాజ్, బాలకృష్ణ, నగేష్, శివసాయి తదితరులు పాల్గొన్నారు.

కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తున్న కేంద్రం

మోటకొండూర్: కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బొలగాని సత్యనారాయణ అన్నారు. ఈ నెల11న నిర్వహించనున్న సభకు సంబంధించిన కరపత్రాన్ని శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సంస్థల్లో ఖాళీగా ఉన్న లక్ష ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలన్నారు. కార్యక్రమంలో గాదెగాని మాణిక్యం, ఆలేటి బాలరాజు, శ్రీను, మల్లేష్, పాండు, రాజయ్య ఉన్నారు.

ప్రజాగర్జన పోస్టర్ ఆవిష్కరణ

గుండాల : ఈ నెల 11న నిర్వహించనున్న ప్రజాగర్జన సభకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను శుక్రవారం సీపీఐ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రజా గర్జన బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా నాయకుడు కె.హరిశ్చంద్ర, అనంతుల రామచంద్రు, పులి నర్సయ్య, మల్లయ్య పాల్గొన్నారు.

వేములకొండ గ్రామాన్ని మండలం చేయాలి

వలిగొండ : మండలంలోని వేములకొండ గ్రామాన్ని నూతన మండలం చేయాలని కోరుతూ అఖిల పక్షం నాయకులు చేపట్టిన నిరసన దీక్ష శుక్రవారం కొనసాగింది. కార్యక్రమంలో మండల సాధన సమితి సభ్యులు, అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం


క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న బర్రె జహంగీర్, రఘుబాబు

భువనగిరిటౌన్ : క్రీడలు మానసిక ఉల్లాసం కలుగుతుందని మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్ అన్నారు. శుక్రవారం భువనగిరి ఎస్‌ఎల్‌ఎన్‌ఎస్ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్న రాహుల్ గాంధీ యూత్ క్లబ్ 2023 క్రికెట్ పోటీలను టాస్‌వేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వాహకులు చల్లగురుల రఘుబాబు, సురుపంగ చందు, శ్యామ్, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

భువనగిరిటౌన్ : మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి ఎం. నాగేశ్వరా చారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యుడు సామల శోభన్ బాబు, జిన్నా కృష్ణ, ముంతాజ్ బేగం, కార్మికుల అనసూయ, లక్ష్మి, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా బొడ్రాయి ప్రతిష్ఠాపన

రామన్నపేట : మండలంలోని మునిపంపుల గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ఠాపన ఉత్సవాలు శుక్రవారం కొనసాగాయి. ప్రతిష్టాచార్యులు దౌలతాబాద్ వాసుదేవశర్మ ఆధ్వర్యంలో గణపతి, ఆవాహిత మంటపపూజలు, హోమాలు, మూలమంత్ర జపానుష్టానములు, ధాన్యాధివాసం, పుష్పాధివాసం, ఫలా దివాసము, వస్త్రాదివాస పూజలు నిర్వహించారు. బొడ్రాయిని 108 దీపాలతో అలంకరించి పూజలు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ యాదాసు కవితాయాదయ్య, ఎంపీటీసీ గాదె పారిజాత ముకుందం, ఉపసర్పంచ్ డోగిపర్తి పద్మాసుభాష్ పాల్గొన్నారు.

ఇసుకను తరలించకుండా చూడాలని వినతి

ఆత్మకూరు(ఎం): మండలం కొరటికల్ పరిధిలోని బిక్కేరు వాగు నుంచి ఇసుకను తరలించకుండా చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆ గ్రామానికి చెందిన పలువురు రైతులు శుక్రవారం తహసీల్దార్ జయమ్మకు వినతిపత్రం అందజేశారు. ఇసుకను తరలిస్తుండడంతో భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయని.. వ్యవసాయ బోర్లు ఎండిపోతున్నాయని వినతిపత్రంలో పేర్కొన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో రైతులు గణేష్, వెంకటయ్య, సోమేష్, అజయ్‌కుమార్, ఉప్పలయ్య, రాములు, సైదులు, రామచంద్రయ్య పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.